పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ. పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
మెప్మా,
గుంటూరు.

వరకు
అన్ని జిల్లాల పధక సంచాలకులకు,
పధక అధికారి వి.యం.సి. వారికి

Lr.Roc.No.234/LH/C/2015, Dated: .11-2017.

ఆర్యా,

విషయం:- మెప్మా- జీవనోపాధుల విభాగము – పట్టణ జీవనోపాధుల కేంద్రాల బలోపేతమునకై DRP సేవలను ఉపయోగించుట కొరకు – మార్గ దర్శకాలు జారిచేయుట గురించి.

*****

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నందు పనిచేయుచున్న 32 NULM పట్టణాలలో 47 జీవనోపాధుల కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. వీటి ద్వారా ప్లంబింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ వర్క్స్, కార్పెంటరీ మొదలగు సేవలను పట్టణాలలోని ప్రజలకు అందజేయడం జరుగుతుంది. కానీ ఈ పట్టణ జీవనోపాధి కేంద్రాలు కొన్ని పట్టణాలు మినహా మిగిలిన పట్టణాలు ఆశించిన విధంగా నడవడం లేదు, కొన్ని పట్టణాలలో రోజుకు 1 లేక 2 కాల్స్ మాత్రమే వస్తున్నాయి.

కనుక ఈ పట్టణ జీవనోపాధుల కేంద్రాలను బలోపేతం చేయుటకు ప్రాజెక్ట్ డైరెక్టర్లు, సంబంధిత రంగంలో నైపుణ్యం మరియు అనుభవం వున్న DRP సేవలను ఉపయోగించుకొని CLC లో రోజుకు కనీసం 20 నుంచి 30 కాల్స్ వచ్చి బిజినెస్ బాగా జరిగే విధముగా బలోపేతం చేసి తమంతట తాముగా కార్యక్రమములు నిర్వహించుకునే విధముగా చేయుటకు తగు మార్గదర్శకాలను మెప్మా కార్యాలయము నుంచి 24.05.2017 న జారి చేయుట జరిగినది.

ప్రస్తుతం CLC DRP/DEO పర్యవేక్షణ చేయుటకు తగిన మార్గదర్శకాలు ఇవ్వటం జరుగుతుంది.

**CLC DRP/DEO పని విధానం:**

1. ప్రతి DRP/DEO రోజుకు కనీసం 20 మందిని కలసి CLC కాన్సెప్ట్ ను వివరించాలి.
2. రోజుకు 20 నుండి 30 మంది సర్వీస్ ప్రొవైడర్స్ ను రిజిస్టర్ చేపించాలి.
3. రోజుకు 10 నుండి 20 కాల్స్ వచ్చేలా చూడాలి.
4. ప్రతిరోజూ 4 or 5 ప్లేసెస్ లో అవగాహనా సదస్సులు నిర్వహించాలి (IEC Material).
5. స్కూల్స్, కాలేజిలు, హాస్పటల్స్, గవర్నమెంట్ ఆఫీసులు, ప్రవేటు ఆర్గనైజేషన్ కి వెళ్లి CLC కి వర్క్ తెచ్చుకోవాలి.
6. ప్రతి నెల DRP/DEO లు అసోసియేషన్స్ (గోల్డ్, క్లాత్, సిల్వర్ etc) మీటింగులకి హాజరుకావాలి.

7. ప్రతి 15 రోజులకు ఒకసారి సర్వీస్ ప్రొవైడర్స్ రివ్యూ మీటింగ్ నిర్వహించాలి.

8. ప్రతి CLCకి 30 నుండి 40 వేలు రెవిన్యూ జనరేట్ అయ్యేలా చూడాలి.

9. SHG/SLF/TLF మీటింగ్ కి హాజరు అయ్యి CLC కాన్సెప్ట్ ను మీటింగ్ లలో వివరించాలి.

10. ఏనెలకానెల మార్కెటింగ్ స్ట్రాటజీ ప్లాన్ చేసుకొని రోజుకు కనీసం 5 నుండి 6 గంటలు ఫీల్డ్ లో తిరిగి CLCకి రెవిన్యూ జనరేట్ చెయ్యాలి.

కావున ప్రతి జిల్లాలో CLC DRP వ్యూహంను బలపరిచి ఆశించిన ఫలితాలు పొందేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవల్సిందిగా పథక సంచాలకులు, మెప్మా, వారిని ఆదేశించటమైనది.

భవదీయ

10.11.2017

మిషన్ డైరెక్టర్,

మెప్మా, గుంటూరు

10/11/17

దిని ప్రతులు

✓ సమస్త పట్టణ సమాఖ్యలకు, సమస్త జిల్లా పథక సంచాలకులు, మెప్మా గార్లకు, VMC పిఓ గారికి మరియు GVMC, VMC కమిషనర్ గార్లకు తగు చర్యనిమిత్తం.